04-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - ప్రతి అడుగు శ్రీమతానుసారము వేయండి. ఒక్క తండ్రి నుండే వింటూ ఉంటే మాయ దాడి చేయదు "

ప్రశ్న :- ఉన్నత పదవి ప్రాప్తి చేసుకునేందుకు ఆధారమేది ?

జవాబు :- ఉన్నత పదవి ప్రాప్తి చేసుకోవాలంటే తండ్రి ఆదేశానుసారము నడుస్తూ ఉండండి. తండ్రి ఆదేశము లభిస్తూనే పిల్లలు దానిని అంగీకరించి పాటించాలి. ఇతర ఏ విషయమూ సంకల్పములో కూడా రాకూడదు. 2. ఈ ఆత్మిక సేవలో లగ్నమైపోండి. మీకు ఇతరులెవ్వరూ గుర్తు రాకూడదు. మీరు ప్రపంచానికి మరణించారు. మీకు ప్రపంచము మరణించింది. ఇలా ఉంటే ఉన్నతపదవి లభిస్తుంది.

పాట :- మిమ్ములను పొంది మేము.... (తుమ్ హే పాకే హమ్‌నే...)

ఓంశాంతి. మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలు పాట విన్నారు. అది భక్తి మార్గమువారు పాడిన పాట. ఈ సమయములో తండ్రి దీని గూఢార్థము(రహస్యము)ను తెలుపుచున్నారు. ఇప్పుడు మేము తండ్రి నుండి అనంతమైన వారసత్వము పొందుతున్నామని పిల్లలు కూడా అర్థము చేసుకున్నారు. ఆ రాజ్యాన్ని మన నుండి ఎవ్వరూ లాక్కోలేరు. భారతదేశ రాజ్యాన్ని అనేకమంది లాక్కున్నారు కదా. ముస్లింలు, ఇంగ్లీషు వారు దోచుకున్నారు. వాస్తవానికి మొట్టమొదట ఆసురీ మతము ద్వారా రావణుడు లాక్కున్నాడు. ఈ కోతుల చిత్రమునేదైతే తయారుచేస్తారో - చెడు వినకు, చెడు చూడకు.. ...(సఖ్గుతీ చీశీ జుజుఅశ్రీ, ూవవ చీశీ జుజుఅశ్రీ..) దీనికి కూడా ఏదైనా రహస్యముంటుంది కదా. తండ్రి తెలిపిస్తున్నారు - ఇప్పుడొక వైపు తండ్రి ఎవరో తెలియని రావణుని ఆసురీ సంప్రదాయానికి చెందినవారు, మరోవైపు పిల్లలైన మీరు ఉన్నారు. ఇంతకుముందు మీకు కూడా తెలియదు. ఈ బ్రహ్మ కూడా మొదట చాలా భక్తి చేశాడని, ఇది ఇతని అనేక జన్మల అంతిమ జన్మ అని తండ్రి వినిపిస్తున్నారు. మొదట పవిత్రంగా ఉన్న ఇతడే ఇప్పుడు పతితమైపోయాడు. ఇతనిని గురించి నాకు తెలుసు. ఇప్పుడు మీరు ఇతరులెవ్వరి మతమూ(సలహా) వినకండి. తండ్రి చెప్తున్నారు - నేను పిల్లలైన మీతో మాట్లాడ్తాను. అప్పుడప్పుడు మీ బంధు-మిత్రులను మొదలైన వారిని తీసుకొస్తే వారితో కొద్దిగా మాట్లాడ్తాను. మొట్టమొదటి విషయము - పవిత్రమైనప్పుడే బుద్ధిలో ధారణవుతుంది. ఇక్కడ నియమాలు చాలా కఠినమైనవి. ఇంతకుముందు 7 రోజులు భట్టీలో ఉండాలని ఇతరులెవ్వరూ గుర్తుకు రాకూడదని, జాబులు మొదలైనవి కూడా వ్రాయకూడదని చెప్పేవారు. ఎక్కడ ఉన్నా, రోజంతా భట్టీలో ఉండవలసి వచ్చేది. ఇప్పుడైతే మీరు భట్టీలో

ఉండి మళ్ళీ బయటకు వెళ్తారు. కొంతమంది ఆశ్చర్యంగా వింటారు, వర్ణిస్తారు, ఓహో మాయ వచ్చింది అంటూ పారిపోతారు. ఇది చాలా గొప్ప గమ్యము. తండ్రి చెప్పేది అంగీకరించరు. మీరు వానప్రస్థులని తండ్రి చెప్తున్నారు. మీరెందుకు అనవసరంగా కూరుకొని పోయారు. మీరు ఈ ఆత్మిక సేవలో లగ్నమవ్వండి. మీకు ఇతరులెవ్వరూ గుర్తు రాకూడదు. మీరు మరణిస్తే, ప్రపంచము మరణిస్తుంది. అప్పుడు ఉన్నత పదవి లభించగలదు. మీది నరుని నుండి నారాయణునిగా అయ్యే పురుషార్థము.అడుగడుగునా తండ్రి ఆదేశానుసారము నడవవలసి వస్తుంది. అయితే ఇందుకు కూడా ధైర్యముండాలి. కేవలం నోటితో చెప్పడం కాదు. మోహము తక్కువైనదేమీ కాదు. నిర్మోహులుగా అవ్వాలి. నాకు ఒక్క శివబాబా తప్ప ఇతరులెవ్వరూ లేరు అని భావించాలి. మనము బాబా శరణు తీసుకుంటాము. మనము విషమునెప్పుడూ ఇవ్వము. మీరు ఈశ్వరుని వైపుకు వచ్చినప్పుడు, మాయ కూడా మిమ్ములను వదిలిపెట్టదు. బాగా సతాయిస్తుంది. ఎలాగైతే వైద్యుడు ఈ మందుతో జబ్బంతా బయటకు వస్తుందని, భయపడవద్దని చెప్తాడు కదా. ఇది కూడా అలాగే. మాయ చాలా సతాయిస్తుంది. భయపడకండి. వానప్రస్థ అవస్థలో కూడా వికారి సంకల్పాలను తీసుకొస్తుంది. మోహము ఉత్పన్నమైపోతుంది. ఇవన్నీ జరిగేవే అని బాబా ముందే తెలిపిస్తున్నారు. బ్రతికి ఉన్నంతవరకు మాయతో ఈ మల్లయుద్ధము జరుగుతూనే ఉంటుంది. మాయ కూడా పహిల్వాన్‌గా అయి మిమ్ములను వదిలిపెట్టదు.



ఇది డ్రామాలో నిర్ణయించబడింది. వికల్పాలు చేయించవద్దని నేను మాయకు చెప్పను. చాలామంది బాబా నా పై కృప చూపండి అని వ్రాస్తారు. నేను ఎవ్వరి పైనా కృప చూపించను. ఇక్కడ మీరు శ్రీమతమును అనుసరించాలి. నేను కృప చూపిస్తే అందరూ మహారాజులుగా అవుతారు. అలా డ్రామాలో లేదు. అన్ని ధర్మాలవారు వస్తారు. వేరు వేరు ధర్మాలలోకి బదిలీ అయిన వారంతా మళ్ళీ వస్తారు. ఇప్పుడు అంటు కట్టబడుతున్నది. ఇందులో చాలా శ్రమ ఉంది. క్రొత్తవారికి కేవలం తండ్రిని స్మృతి చేయమని చెప్పండి.

శివభగవానువాచ అని చెప్పండి. కృష్ణుడు భగవంతుడు కాదు. అతడు 84 జన్మలు తీసుకుంటాడు. అనేక మతాలు, అనేక విషయాలు ఉన్నాయి. ఇది బుద్ధిలో పూర్తిగా ధారణ చేయాలి. మనము పతితులుగా ఉండేవారము. ఇప్పుడు పావనమయ్యే విధానము తండ్రి చెప్తున్నారు. కల్పక్రితము కూడా నన్నొక్కరినే స్మృతి చేయండి అని చెప్పారు. స్వయాన్ని ఆత్మగా భావించి దేహ ధర్మములన్నీ వదిలి బ్రతికి ఉండే మరణించండి. తండ్రినైన నన్ను ఒక్కరిని మాత్రమే స్మృతి చేయండి. నేను అందరికీ సద్గతినిచ్చేందుకు వచ్చాను. అందరి కంటే శ్రేష్ఠంగా అయ్యేవారు భారతీయులే. వారే మళ్లీ 84 జన్మలు తీసుకొని క్రిందకు దిగుతారు. భారతవాసులైన మీరే ఈ దేవీ దేవతలను పూజిస్తారని చెప్పండి. ఈ లక్ష్మీనారాయణులెవరు? వీరు స్వర్గానికి అధిపతులుగా ఉండేవారు కదా. ఇప్పుడెక్కడున్నారు? 84 జన్మలు ఎవరు తీసుకుంటారు? సత్యయుగంలో అయితే వీరే దేవీ దేవతలుగా ఉండేవారు. ఇప్పుడు ఈ మహాభారత యుద్ధము ద్వారా అందరూ వినాశన మవ్వాలి. ఇప్పుడందరూ పతిత తమోప్రధానమై ఉన్నారు. నేను కూడా ఇతని అనేక జన్మల అంతములోనే వచ్చి ప్రవేశిస్తాను. ఇతను మంచి భక్తుడు. నారాయణుని పూజించేవాడు. ఇతనిలోనే ప్రవేశించి మళ్లీ ఇతనిని నారాయణునిగా తయారు చేస్తాను. ఇప్పుడు మీరు కూడా పురుషార్థము చేయాలి. ఇప్పుడు ఈ దైవీ రాజధాని స్థాపన అవుతూ ఉంది. మాల తయారవుతుంది కదా. పైన నిరాకార పుష్పముంది తర్వాత యుగల్ మేరుపూస ఉంది. శివబాబా క్రింద అతిసమీపంగా జగత్‌పిత బ్రహ్మా, జగదంబ సరస్వతి ఉన్నారు. ఇప్పుడు మీరు ఈ పురుషార్థము ద్వారా విష్ణుపురానికి యజమానులుగా అవుతారు. ప్రజలు కూడా మా భారతదేశమని అంటారు కదా. అలా మీరు కూడా మేము విశ్వానికి అధికారులమని భావిస్తారు. రాజ్యపాలన మనమే చేస్తాము. అప్పుడు ఏ ఇతర ధర్మమూ ఉండదు. మేము రాజ్యపాలన చేస్తాము, అప్పుడు ఇంకే ధర్మమూ ఉండదు. ఇది మా రాజ్యమని ఇప్పుడు అనలేరు. ఇంకే రాజ్యమూ ఉండదు. ఇక్కడ చాలా రాజ్యాలున్నాయి కనుక ఇది మాది, అది మీది అను మాటలు వస్తాయి. అక్కడ ఇటువంటి మాటలే ఉండవు. కనుక పిల్లలూ! ఇతర అన్ని విషయాలు వదిలేసి నన్ను ఒక్కరినే స్మృతి చేస్తే మీ వికర్మలు వినాశనమౌతాయని తండ్రి చెప్తున్నారు. ఎవరో ఒకరు మీ ముందు కూర్చొని యోగము చేయించాలని, దృష్టినివ్వాలని అనుకోకండి. నడుస్తూ-తిరుగుతూ కూడా స్మృతి చేయమని తండ్రి చెప్తున్నారు - మొత్తం రోజంతటిలో ఎంత సమయం స్మృతి చేశాను? అని చార్టు పెట్టండి. అమృతవేళలో కూర్చొని ఎంత సమయం తండ్రితో మాట్లాడాను? ఈ రోజు బాబా స్మృతిలో కూర్చున్నానా? ఇలా మిమ్ములను మీరు ప్రశ్నించుకుంటూ శ్రమ చేయాలి. జ్ఞానమైతే బుద్ధిలో ఉంది. ఇతరులకు కూడా అర్థము చేయించాలి. కామము మహాశత్రువని ఎవరి బుద్ధికీ తోచదు. 2-4 సంవత్సరములున్న తర్వాత మాయతో

జోరుగా చెంపదెబ్బ తిని క్రిందపడిపోతారు. బాబా మేము ముఖము నల్లగా చేసుకున్నామని వ్రాస్తారు. అలా ముఖాన్ని నల్లగా చేసుకున్నవారు (కామ వికారానికి వశమైనవారు) 12 మాసాలు ఇక్కడకు రానవసరము లేదని తెలుపుతారు. నీవు తండ్రితో ప్రతిజ్ఞ చేసి మళ్లీ వికారాలకు వశమైనావు కనుక నా వద్దకు ఎప్పుడూ రావద్దు అని చెప్ప బడ్తుంది. గమ్యము చాలా గొప్పది. పతితుల నుండి పావనంగా చేసేందుకే తండ్రి వచ్చారు. చాలామంది పిల్లలు వివాహము చేసుకొని పవిత్రంగా ఉంటారు. ఎవరైనా కన్యలను కొట్టి బాధిస్తూ ఉంటే వారిని రక్షించుటకు గాంధర్వ వివాహము చేసుకొని పవిత్రముగా ఉంటారు. వారిలో కూడా కొంతమందిని మాయ ముక్కుతో పట్టుకుంటుంది,ఓడిపోతారు. చాలామంది స్త్రీలు కూడా ఓడిపోతారు. అటువంటి స్త్రీలను శూర్పణఖలని అంటారు. ఈ పేర్లన్నీ ఈ సమయంలోనివే. వికారులనెవ్వరినీ బాబా ఇక్కడ కూర్చోను కూడా కూర్చోనివ్వరు. అడుగడుగునా తండ్రి నుండి సలహా తీసుకోవలసి వస్తుంది. సమర్పణ అయితే ట్రస్టీలుగా అవ్వండి అని తండ్రి చెప్తారు. సలహానుసరిస్తూ ఉండండి. లెక్కాచారము తెలిపితే అప్పుడు తండ్రి సలహానిస్తారు. ఇవన్నీ చాలా అర్థము చేసుకునే విషయాలు. మీరు భోగ్ సమర్పించినా నేను తినను. నేను అందరికీ ఇచ్చే దాతను. అచ్ఛా.



## రాత్రి క్లాసు - 15-06-1968

గతాన్ని తవ్వుకుంటే బలహీన మనస్సు గలవారి మనసులోని బలహీనతలు కూడా మళ్లీ బయటకు వస్తాయి. కనుక పిల్లలను డ్రామా పట్టాల పై నిలబెట్టడం జరిగింది. స్మృతి ద్వారా మాత్రమే లాభము కలుగుతుంది, స్మృతి ద్వారానే ఆయువు కూడా పెరుగుతుంది. డ్రామాను అర్థము చేసుకుంటే పిల్లలు ఎప్పుడూ జరిగిపోయిన దానిని గురించి ఆలోచించరు. డ్రామాలో ఇది జ్ఞానము నేర్చుకుని, నేర్పించే సమయము. తర్వాత ఈ పాత్ర

సమాప్తమైపోతుంది. తండ్రి పాత్రా ఉండదు, మన పాత్రా ఉండదు. వారికి ఇచ్చే పాత్రా ఉండదు కనుక మనకు తీసుకునే పాత్ర కూడా ఉండదు. అందువలన సమానమైపోతుంది కదా. మనకు నూతన ప్రపంచంలో పాత్ర ఉంటుంది. అప్పుడు బాబా పాత్ర శాంతిధామంలో ఉంటుంది. పాత్రలో రీలు నింపబడి ఉంటుంది కదా. మనది ప్రాలబ్ధ పాత్ర, బాబాది శాంతిధామ పాత్ర. ఇచ్చి పుచ్చుకునే పాత్ర పూర్తి అవుతూనే డ్రామానే సమాప్తమైపోతుంది. మళ్లీ మనము రాజ్యపాలన చేసేందుకు వస్తాము. ఆ పాత్ర మారిపోతుంది. జ్ఞానము నిల్చిపోతుంది. మనము కూడా వారి వలె తయారై పోతాము. పాత్ర పూర్తి అవుతే ఏ వ్యత్యాసము ఉండదు. తండ్రి, పిల్లల పాత్ర కూడా ఉండదు. ఈ తండ్రి కూడా జ్ఞానము పూర్తిగా తీసుకుంటాడు. వారి వద్ద కూడా ఏమీ ఉండదు. ఇచ్చేవారి వద్ద ఎక్కువగా, తీసుకునేవారి వద్ద తక్కువగా ఉండదు. కనుక ఇరువురుసమానమైపోతారు. ఇందులో విచార సాగర మథనము చేయు బుద్ధి కావాలి. ముఖ్యమైన పురుషార్థము స్మృతియాత్ర. తండ్రి కూర్చొని వినిపిస్తున్నారు. వినిపించడం అయితే స్థూలమైపోతుంది, బుద్ధిలో సూక్ష్మంగా ఉంటుంది కదా. శివబాబా రూపమేదో బుద్ధికి తెలుసు. అర్థము చేయించేందుకు స్థూల రూపమైపోతుంది. భక్తిమార్గములో పెద్ద లింగాన్ని తయారు చేస్తారు. ఆత్మ చాలా చిన్నది కదా, ఇది ప్రాకృతికము. దీని అంతము లభించదు. బేఅంత్ అని అంటారు. పాత్ర అంతా ఆత్మలో నిండి ఉంటుందని బాబా చెప్తారు. సృష్టిచక్ర అంతమునైతే తెలుసుకోగలరు. రచయిత, రచనల ఆది, మధ్య, అంతము మీకు మాత్రమే తెలుసు. బాబా జ్ఞానసాగరులు. మళ్లీ మనము కూడా ఫుల్‌గా అయిపోతాము. ఇక పొందుకునేదేమీ ఉండదు. తండ్రి ఇతని శరీరములో ప్రవేశించి చదివిస్తారు. వారు ఒక బిందువు. ఆత్మ-పరమాత్మల సాక్షాత్కారము ద్వారా సంతోషము కలగదు. శ్రమించి తండ్రిని స్మృతి చేస్తే వికర్మలు వినాశనమౌతాయి. నాలో జ్ఞానము సమాప్తమైపోతే మీలో కూడా సమాప్తమైపోతుందని తండ్రి చెప్తున్నారు. జ్ఞానము తీసుకొని ఉన్నతంగా అవుతారు. వారి వద్ద నుండి అంతా తీసేసుకుంటారు. అయినా తండ్రి తండ్రే కదా. ఆత్మలైన మనము ఆత్మలుగానే ఉంటాము. తండ్రిగా అవ్వలేము. ఇది జ్ఞానము. తండ్రి తండ్రే, పిల్లలు పిల్లలే. ఈ విషయాలన్నీ విచార సాగర మథనము చేసి లోతుకు వెళ్లాల్సిన విషయాలు. అందరూ వెళ్లాల్సిందే అని కూడా తెలుసు. అందరూ వెళ్లాల్సినవారే. పోతే, ఆత్మలు వెళ్ళి అక్కడ (పరంధామములో) ఉంటాయి. మొత్తం ప్రపంచమంతా సమాప్తమైపోతుంది. ఇందులో నిర్భయులుగా ఉండాల్సి వస్తుంది. నిర్భయులుగా ఉండేందుకు పురుషార్థము చేయాలి. శరీరము మొదలైనవాటి భావమేదీ రాకూడదు. అదే స్థితిలో వెళ్లాలి. తండ్రి తమ సమానంగా చేస్తారు. పిల్లలైన మీరు కూడా మీ సమానంగా తయారు చేస్తూ ఉంటారు. ఒక్క తండ్రి స్మృతిలో ఉండు పురుషార్థమే చేయాలి. ఇంకా సమయముంది. ఈ

రిహార్సల్‌ను తీవ్రతరము చేయవలసి వస్తుంది. అభ్యాసము లేకుంటే నిలబడిపోతారు. కాళ్లు వణకడం మొదలవుతుంది. అకస్మాతుగా హార్ట్‌ఫెయిల్ అవుతూ ఉంటారు. తమోప్రధాన శరీరములో హార్ట్ ఫెయిల్ అయ్యేందుకు ఆలస్యముండదు. ఎంతెంత అశరీరులుగా అవుతూ ఉంటారో, తండ్రిని స్మృతి చేస్తూ ఉంటారో అంత సమీపానికి వస్తూ ఉంటారు. యోగము చేయువారు మాత్రమే నిర్భయులుగా ఉంటారు. యోగము ద్వారా శక్తి లభిస్తుంది. జ్ఞానము ద్వారా ధనము లభిస్తుంది. పిల్లలకు శక్తి కావాలి. శక్తినిపొందేందుకు తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి. బాబా అవినాశి సర్జన్. వారు ఎప్పుడూ రోగిగా అవ్వరు. మీరు ఇప్పుడు అవినాశి ఔషధము సేవిస్తూ ఉండండి. నేనిచ్చే సంజీవిని మూలిక ద్వారా ఎప్పుడూ ఎవ్వరూ జబ్బుపడరు. కేవలం పతిత పావనులైన తండ్రిని స్మృతి చేస్తూ ఉంటే పావనమైపోతారు. దేవతలు సదా నిరోగులుగా, పావనంగా ఉంటారు కదా. మనము కల్ప-కల్పము వారసత్వము తీసుకుంటామని పిల్లలకు నిశ్చయమైపోయింది. ఇప్పుడు ఎలా వచ్చారో అలా బాబా లెక్కలేనన్నిసార్లు వచ్చారు. బాబా ఏదైతే నేర్పిస్తారో, అర్థం చేయిస్తారో అదే రాజయోగము. ఆ గీతా మొదలైనవన్నీ భక్తిమార్గములోనివి. ఈ జ్ఞానమార్గమును తెలిపేది ఒక్క బాబా మాత్రమే. తండ్రే వచ్చి క్రింద పడిపోయినవారిని పైకెత్తుతారు. పక్కా నిశ్చయ బుద్ధి కలిగిన వారే మాలలోని మణులుగా అవుతారు. భక్తి చేస్తూ చేస్తూ మనము క్రింద పడ్తూ వచ్చామని తండ్రి తెలుపుతున్నారు. ఇప్పుడు తండ్రి వచ్చి సత్యమైన సంపాదన చేయిస్తారు. లౌకిక తండ్రి పారలౌకిక తండ్రి చేయించినంత సంపాదన చేయించలేరు.

మంచిది. పిల్లలకు గుడ్‌నైట్ మరియు నమస్తే.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. మాయ శక్తివంతమై ఎదిరిస్తుంది. దానితో భయపడరాదు. మాయాజీతులుగా అవ్వాలి. అడుగడుగునా శ్రీమతముననుసరించి మీ పై మీరే కృప చూపించుకోవాలి.
2. తండ్రికి మీ సత్యమైన లెక్కాచారము తెలపాలి. ట్రస్టీ(నిమిత్తం)గా ఉండాలి. నడుస్తూ - తిరుగుతూ స్మృతి చేయు అభ్యాసము చేయాలి.

వరదానము :- " మీ స్వరూపం ద్వారా భక్తులకు ప్రకాశ కిరీటాన్ని సాక్షాత్కారము చేయించే ఇష్టదేవ భవ "

మీరు తండ్రికి పిల్లలుగా అయినప్పటి నుండి, పవిత్రతా ప్రతిజ్ఞకు బదులు మీకు ప్రకాశ కిరీటంము లభించింది. ఈ ప్రకాశ కిరీటం ముందు రత్నజడిత కిరీటానికి ఏ విలువా లేదు. సంకల్పము, మాట మరియు కర్మలో ఎంతెంత పవిత్రతను ధారణ చేస్తూ

ఉంటారో, అంత ప్రకాశ కిరీటము స్పష్టమవుతూ ఉంటుంది, అంతేకాక ఇష్టదేవతా రూపంలో భక్తుల ముందు ప్రత్యక్షమవుతూ ఉంటారు.

స్లోగన్ :- " సదా బాప్‌దాదా ఛత్రఛాయలో ఉంటే విఘ్న-వినాశకులుగా అవుతారు. '
'

-: ఓంశాంతి :-